విశాలాంధ్ర కృష్ణా జిల్లా

కమిషనర్ సచివాలయం తనిఖీ

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : ప్రతి డివిజన్ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేస్తూ అక్కడ సచివాలయ సిబ్బంది పనితీరు, సచివాలయ సిబ్బంది ప్రజలకు అందిస్తున్న సేవలను తెలుసుకుంటానని మున్సిపల్ కమిషనర్ బాపిరాజు అన్నారు, మంగళవారం మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ సచివాలయాన్ని కమిషనర్ బాపిరాజు ఆకస్మికంగా తనిఖీ చేసి సచివాలయ రికార్డులను, సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకుని కమిషనర్ బాపిరాజు విలేఖరులతో మాట్లాడుతూ..... 45వ డివిజన్ పరిధిలోని సచివాలయ సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్, మూమెంట్ రిజిస్టర్, సిబ్బంది యొక్క పనులు, సమయ వేళలను సచివాలయఎడ్మిన్ అల్లా బక్షును అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా డివిజన్ లో శానిటేషన్, లైటింగ్, వాటర్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. వాతావరణ మార్పులు సందర్భంగా ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని తాగాలని, బయట నీరు నిలవ లేకుండా చూసుకోవాలని సీజనల్ వ్యాధులు రాకుండా సచివాలయ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని కమిషనర్ బాపిరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో 45 డివిజన్ సచివాలయ ఎడ్మిన్, షేక్ అల్లా బక్షు, సచివాలయ వెల్ఫేర్ సెక్రెటరీ, ఏ.రామాంజనేయులు, సచివాలయం వీఆర్వో, కొండపల్లి రామానుజరావు తదితర సచివాలయ సిబ్బందితోపాటు, 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి.వి .ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వివాహేతర సంబంధంతో భర్తనే కడతేర్చింది!

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : వివాహేతర సంబంధం నేపథ్యంలో కట్టు కున్న భర్తనే భార్య కడతేర్చింది. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మీ ఆదేశాలమేరకు మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. వెంకటేశ్వరరావు, బందరు డీఎస్పీ అబ్దుల్ సుబాన్ కలిసి కేసు పూర్వాపరాలను వివరించారు. మృతుడైన చిగురుశెట్టి సుభాష్ చంద్రబోస్ ఉల్లిపాయల వ్యాపారం చేసుకుంటూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అతని భార్య శిరీష, ఈమె ఏలూరు జిల్లా నిడమర్రు మండలం ఎనికేపల్లి గ్రామానికి చెందిన తిరుమలశెట్టి పరశురామయ్య అనే అతనితో అక్రమ సంబంధం పెట్టుకుంది. ఈ క్రమంలో శిరీష తన భర్త వాళ్ల అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని, తన భర్తను చంపివేయాలని పథకం పన్నింది. అనుకున్నదే తడవుగా శిరీష తన ప్రియుడైన పరశురామయ్యకి చెప్పగా, అతడు ఇంకా ముగ్గురు వ్యక్తులతో కలిసి సుభాష్‌కు ఫోన్ చేసి పెదపట్నం నుండి ఫోన్ చేస్తున్నామని, మాకు ఉల్లిపాయలు కావాలని, ఉల్లిపాయలు వేసుకొచ్చినందుకు కిరాయి కూడా అదనంగా ఇస్తామని చెప్పగా చంద్రబోస్ ఆటోలో కొన్ని ఉల్లిపాయలు వేసుకుని పెదపట్నం వెళ్తుండగా ముందు వేసుకున్న పథకం ప్రకారం 5తేదీన సుమారు రాత్రి 7 గంటల సమయంలో బంటుమిల్లి మండలం నారాయణపురం గ్రామంలో శ్మశానానికి చంద్రబోస్ రాగానే వెనుక నుండి బైక్‌పై ముగ్గురు వ్యక్తులు ఆటో దగ్గరకు వచ్చి ఆటోను ఆపి మేమే ఉల్లిపాయలు కోసం ఫోన్ చేసింది అని చెప్పి, తనతో ఉల్లిపాయలు చూపిస్తుండగా ముగ్గురు వ్యక్తులు హత్య చేయడానికి తీసుకొచ్చిన ఐరన్ పైపులు గాలి పంపుతో విచక్షణ రహితంగా తలపై, ముఖంపై బలంగా కొట్టి దాడి చేశారు. దాడి చేసిన అనంతరం అక్కడి నుండి పరారయ్యారు. అదే సమయంలో మెకానిక్ శివ అనే వ్యక్తి సుబాష్‌కు షాపు రెంట్ ఇచ్చే నిమిత్తం ఫోన్ చేయగా అంబులెన్స్ వారు సుబాష్ ఫోన్ ఆన్సర్ చేసి అతన్ని ఎవరో కొట్టి పడేశారని, మేము బందరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లామని చెప్పారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చంద్రబోస్ మరణించాడు. కేసు నమోదు చేసారు. అంతట ఆసుపత్రి ఇంటిమేషన్ మరియు స్టేట్మెంట్‌పై మొదట బంటుమిల్లి పోలీసుస్టేషన్‌లో సిఆర్ నెం.222 2024 యుఎస్ 109 బిఎన్ఎస్‌గా బంటుమిల్లి పిఎస్ ఎస్ఐ కేసు నమోదు చేశారు. చంద్రబోస్ చనిపోవడంతో కేసును 103 బిఎన్ఎస్‌గా అల్టర్ చేసి పెడన సిఐ నాగేంద్రప్రసాద్ దర్యాప్తు చేపట్టి, కేసులో ముద్దాయిలను అదుపులోకి తీసుకొని విచారించారు. విచారణలో హత్య చేసింది తామే అని ఒప్పుకోవడంతో వారిని మంగళవారం కోర్టులో హాజరుపరిచారు. ఏలూరు జిల్లా నిడమర్రు మండలం, ఎనికేపల్లి గ్రామానికి చెందిన తిరుమలశెట్టి పరుశురామయ్య(30), బంటుమిల్లి మండలం, జానకిరామపురం గ్రామానికి చెందిన సుబాష్ చంద్రబోస్(38), నిడమర్రు మండలం భువనపల్లి గ్రామానికి చెందిన రవి(24), భీమవరం చేపల మార్కెట్ రోడ్డు, చంద్రబడి స్కూల్ దగ్గర, ఉండే కోడిగుడ్లు మౌళి (25), ఏలూరుజిల్లా భువనపల్లికి జువైనల్‌లు హత్యకు సహకరించారు. ఈ హత్య చంద్రబోస్ భార్య శిరీష అక్రమ సంబంధానిక అడ్డుగా ఉన్నాడని తిరుమలశెట్టి పరుశురామయ్యలు, మిగిలిన ముగ్గురు ముద్దాయిలతో కలిసి పథకం ప్రకారం హత్య చేసారు. ఈ కేసులో అరెస్ట్ కాబడిన ముద్దాయిలను కోర్టులో రిమాండ్ నిమిత్తం హాజరు పరిచారు.

పారిశుధ్య కార్మికులకు జీతాలు ఇవ్వండి

విశాలాంధ్ర-మచిలీపట్నం : పారిశుద్ధ కార్మికుల జీతాల విషయమై నగర కమిషనర్ను ఏఐటీయూసీ నాయకులు మంగళవారం కలిశారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో జూలై మాసం వచ్చి తొమ్మిది రోజులు కావస్తున్నప్పటికీ దీంతో నగరంలో పనిచేస్తున్న మునిసిపల్ కాంట్రాక్ట్ పారిశుద్ధ కార్మికులు ఆందోళన చెంది నగర కమిషనర్ సిహెచ్ వివిఎస్ రాజుని ఏ ఐ టి యు సి నాయకులతో కలిసి పరిస్థితిని వివరించారు. దీనికి ఆయన స్పందిస్తూ కార్మికుల జీతాల విషయమై ఎవరు ఏ విధమైన ఆందోళన చెందవద్దని చిన్న పాటి సాంకేతిక లోపం వల్ల జీతాలు అందించలేకపోయామని కొద్దిపాటి వ్యవధిలోనే పారిశుద్ధ కార్మికుల జీతాలు అందజేయడం జరుగుతుందని నగర కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మోదుమూడి రామారావు, మున్సిపల్ వర్కర్ల యూనియన్ అధ్యక్షులు తాటిపర్తి రామకృష్ణ, కార్యదర్శి యర్రంశెట్టి ఈశ్వరరావు, వై. శ్రీమన్నారాయణ, మౌలాలి, దుర్గాప్రసాద్, శ్రీనివాస్, వెంకన్న , మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన మాంసం అందించాలి

విశాలాంధ్ర -మచిలీపట్నం : నాణ్యమైన వేటమాంసము ప్రజలకు లభ్యమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ వి. వి. ఎస్. బాపిరాజు కు, కృష్ణాజిల్లా బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు శేకుబోయిన సుబ్రమణ్యం మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గతంలో కబేళా లో వెటర్నరీ వైద్యులు అన్ని రకాలైన పరీక్షలు నిర్వహించి ఆరోగ్యవంతమైన, జీవించి ఉన్న వేటపోతులను కోయడానికి అనుమతులు ఇచ్చేవారన్నారు. అయితే గత కొన్ని సంవత్సరాల నుంచి కబేళా ను మూసేయడంతో మాంసం వ్యాపారులు ఎవరిష్టం వచ్చినట్లు వారు జబ్బు చేసిన, మృతిచెందిన వేటలను సైతం కోసి మాంసాన్ని విక్రయించడం జరుగుతొందని తెలియజేశారు. దీనివలన ప్రజలకు అనారోగ్యం వాటిలే అవకాశం ఉందని సుబ్రమణ్యం ఆందోళన వ్యక్తం చేశారు. సమస్య నివారణకు మరల కబేళా ను పునః ప్రారంభించి వేటలకు నాణ్యత పరమైన పరీక్షలను నిర్వహించిన తర్వాతే కోయడానికి అనుమతులు ఇవ్వాలని తద్వారా నాణ్యమైన మాంసాన్ని లభ్యమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ని కోరారు. అలాగే చుట్టుపక్కల గ్రామాల నుంచి కోనేరు సెంటర్ కు ప్రతిరోజు వారి పనులపై వచ్చేవారికి మరుగుదొడ్లు లేక ఇబ్బంది పడుతున్నారని కమిషనర్ కి తెలిపారు. ఇప్పటికే కోనేరు సెంటర్లో పూర్తయి ప్రారంభానికి నోచుకోని మరుగుదొడ్లను వెంటనే అందుబాటులోకి తెచ్చి ప్రజలకు ఉపయోగకరంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కమిషనర్ కు సుబ్రమణ్యం బీ.సీ సంఘం తరపున వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిసి నాయకులు జోగి శివ, ధణికొండ చిన్ని, నిక్కు రాధా కృష్ణ, బబ్బు, తోకల అంతర్వేది,బెల్లంకొండ రవి,పోతు రాజు తదితరులు.

మోదుమూడి శ్రీహరిరావు జ్ఞాపకార్థం ఉద్యమనేతలకు మెమొంటోలు

విశాలాంధ్ర-మచిలీపట్నం : కృష్ణాజిల్లా కమ్యూనిస్టు ఉద్యమ అగ్రగణ్యులలో ఒకరైన మోదుమూడి శ్రీహరిరావు 25వ వర్ధంతి సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లివిల్సన్ చేతుల మీదగా ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మికసంఘం మాజీ అధ్యక్షులు కట్టా హేమసుందరరావు, కృష్ణాజిల్లా అధ్యక్షులు కోదాటి నారాయణరావు, చేతివృత్తిదారుల సంఘం మాజీ నాయకులు రొయ్యూరు ఆదిశేషారావు, సీపీఐ గుడివాడ ఏరియా సీనియర్ నాయకులు గూడపాటి సువిశ్వేశ్వరరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మచిలీపట్నం అధ్యక్షులు తాడిపర్తి రామకృష్ణ, కార్యదర్శి యర్రంశెట్టి ఈశ్వరరావు, గూడూరు మండలం సీనియర్ నాయకులు ఉమామహేశ్వరరావు, మల్లికార్జునరావు, పేరిశెట్టి ఉమాకాంతం, పిచ్చుక సూర్యారావు తదితరులకు మెమొంటోలు అందజేశారు.

ఉచిత ఇసుక పాలసీ రాష్ట్ర ప్రగతికి బాట

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : రాష్ట్రంలో సోమవారం నుండి ఉచిత ఇసుక పాలసీ అమలులోకి వచ్చిన సందర్భంగా సామాన్యులకు భారీ ఊరట లభించిందని, భవన నిర్మాణ కార్మికులు హర్షం వ్యక్తం చేసారని టిడిపి రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి కొనకళ్ళ జగన్నాథరావు (బుల్లయ్య) మంగళవారం మచిలీపట్నం కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అధికారంలోకి వచ్చిన నెలలోనే నెరవేరుస్తున్నారని అన్నారు. ఉచిత ఇసుక పాలసీ ని అమలు చేస్తూ జీవో నెం,43 ని విడుదల చేయడం, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, రాష్ట్ర ప్రగతికి బాటలు వేస్తుందన్నారు. నాణ్యమైన ఇసుక ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయం అన్నారు. ఇసుక మాఫియాతో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కోట్లు కొల్లగొట్టారన్నారు. గత ఒక ఇసుక కుంభకోణం లోనే 50 వేల కోట్లకు పైగా దోచుకున్నారన్నారు. గృహనిర్మాణ శాఖకు సరఫరా పేరుతో 98లక్షల టన్నుల ఇసుకను జగన్ అండ్ కో మింగేశారు. గత ప్రభుత్వంలో సామాన్యుడు ఇల్లు కట్టుకోవడానికి సుమారు 5 లక్షలు అయితే అందులో ఇసుక కొనడానికి దాదాపు 3 లక్షలు వరకు ఖర్చుపెట్టాల్సిన పరిస్థితి ఉండే దన్నారు.అక్రమ ఇసుక తవ్వకాలు నిరోధిస్తూ రాష్ట్ర ప్రజల ప్రగతే ధ్యేయంగా ఈ పాలసీ రూపొందించాలన్నారు. దీనిపై నిరంతరం విజిలెన్స్ పర్యవేక్షణ ఉంటుందన్నారు. జగన్ ప్రభుత్వం 5 ఏళ్లలో నిర్లక్ష్యం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ మోటుమర్రి బాబాప్రసాద్, జిల్లా రైతు అధ్యక్షుడు గోపు సత్యన్నారాయణ, జిల్లా కార్యాలయ కార్యదర్శి బత్తిన దాసు, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు అసీన్‌బేగ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాకు అనూహ్య స్పందన

విశాలాంధ్ర-అవనిగడ్డ : నియోజకవర్గంలోని నిరుద్యోగ సమస్యకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ నియోజకవర్గ నలుమూలల నుండి తరలివచ్చిన నిరుద్యోగ యువతతో అన్నారు. అవనిగడ్డ గాంధీక్షేత్రంలో గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్, అంజనాస్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చు నవీన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో వెయ్యి మంది నిరుద్యోగ యువత తరలివచ్చారు. మంగళవారం బుద్ధప్రసాద్ సహకారంతో ఏర్పాటు చేసిన జాబ్ మేళాలో ముఖ్య అతిథిగా మండలి బుద్ధప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ గడిచిన 5 సంవత్సరాల్లో వైసిపి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లోనూ వెనుకబడిపోయిందని, రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని, ఇక్కడ ఉద్యోగ అవకాశాలు లేక యువత తెలంగాణా, కర్ణాటక వంటి రాష్ట్రాలకు వెళ్ళాల్సి వస్తుందన్నారు. తమ ప్రభుత్వంలో విస్తృత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ గ్రామం వెళ్ళినా గత 5 సంవత్సరాల్లో ఉన్నత విద్య పూర్తి చేసిన నిరుద్యోగ యువత కనిపిస్తున్నారని వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఆలోచన చేస్తున్న సమయంలో అంజనాస్ ఫౌండేషన్ వారు ముందుకు రావడంతో వారితో కలిసి జాబ్ మేళా ఏర్పాటు చేసామన్నారు. యువతి , యువకులు తమకు నచ్చిన కంపెనీలో ఉద్యోగాలు సాధించి ఉజ్వల భవిష్యత్తు పొందాలన్నారు. ఇంకా మరిన్ని కంపెనీలను ఆహ్వానించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. అంజనాస్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చు నవీన్ మాట్లాడుతూ జాబ్ మేళా నిర్వాహణకు సహకరించిన ఎం.ఎల్.ఎ మండలి బుద్ధప్రసాద్, యువనాయకులు మండలి వెంకట్రామ్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు.ఈ ప్రాంత యువత కోసం మరిన్ని జాబ్ మేళాలు నిర్వహిస్తామని, త్వరలోనే నైపుణ్య అభివృద్ధి శిక్షణా కేంద్రం కూడా ఏర్పాటు చేసి, యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. గాంధీక్షేత్రంలో నిర్వహించిన జాబ్ మేళాకు అపూర్వ స్పందన లభించింది. అపోలో ఫార్మసీ, టాటా టెక్నాలజీస్, స్కిండర్ ఎలక్ట్రిక్, సుప్రజిత్, మధర్ అండ్ సన్ సుమీ సిస్టం లిమిటెడ్, ఎం ఫెనోలో,రిలయన్స్ డిజిటల్, ఎయిర్‌టెల్ తదితర కంపెనీల తరుపున హెచ్.ఆర్ మేనేజర్‌లు తరలి రాగా నియోజకవర్గం నలుమూలల నుండి 900 మందికి పైగా యువతి యువకులు జాబ్ మేళాకు తరలివచ్చి ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్, అంజనాస్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చు నవీన్, ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా॥ వి శ్రీనివాసరావులు పర్యవేక్షించగా మండలి బుద్ధప్రసాద్‌ను అంజనాస్ ఫౌండేషన్ చైర్మన్ దుసాలువాతో సత్కరించగా పలు కంపెనీల హెచ్.ఆర్ మేనేజర్‌లను మండలి బుద్ధప్రసాద్ సత్కరించారు.

విద్యార్థికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర అవనిగడ్డ : నిరుపేద విద్యార్థికి కాలేజీ ఫీజు ఆర్థిక సాయం అందించారు. ఎస్.వి.ఎల్ విద్యాసంస్థలో విద్యను అభ్యసిస్తున్న మత్తి యశ్వంత్ అనే విద్యార్థికి తండ్రి ఇటీవల మరణించడంతో కాలేజీ ఫీజు చెల్లించేందుకు ఇబ్బందులు పడుతున్న విషయం జనసైనికుడు గరికిపాటి రామ్ కు తెలియడంతో 15 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు, కొత్తపేట, తిప్పాలెం ఎం.పి.టి.సి సభ్యులు బొప్పన భానుల చేతుల మీదుగా మంగళవారం ఎస్.వి.ఎల్. విద్యా సంస్థలలో కాలేజీ యాజమాన్యంకు విద్యార్థి మత్తి యశ్వంత్ సమక్షంలో అందచేశారు. కమ్మిలి సాయి, అద్దంకి ధన, పద్యాల సాయి, రేపల్లె రోహిత్, బత్తిన పవన్ లు తదితరులున్నారు.

యువత సేవలు ఆదర్శనీయం : మండలి

విశాలాంధ్ర అవనిగడ్డ : విభిన్న రంగాల్లో సమాజానికి సేవలు చేస్తున్న యువత ఆదర్శనీయం అని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గత కొంత కాలంగా దివిసీమ ప్రజలకు సోషల్ మిడియా ద్వారా వాతావరణ సమాచారం అందిస్తున్న చల్లపల్లి కి చెందిన తాపీ మేస్త్రి కస్తూరి లంకేష్‌ను మండలి బుద్ధప్రసాద్ తన కార్యాలయంలో మంగళవారం దుసాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య జిల్లా నాయకులు, మాజీ ఉపసర్పంచ్ ఘంటశాల రాజమోహన్‌రావు (కన్నయ్య), ముళ్ళపూడి శ్రీనివాసరావులతో పాటు పలువురు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కుమార్ రాజా

విశాలాంధ్ర-పెదపారుపూడి : పామర్రు పంచాయతీ పరిధిలోని నాగిలేరు వంతెన వద్ద నుండి నల్లగుంట్ల వరకు సుమారు నాలుగు కిలోమీటర్లు నియోజకవర్గ అభివృద్ధి నిధులతో నిర్మిస్తున్న తారురోడ్డును పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి దాడిశెట్టి నరేష్ లు రామాంజనేయ కాలనీ గ్రామస్తులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు త్వరితగతిన రోడ్డు నిర్మాణం చేపట్టి పూర్తి చేసినందుకు ఎమ్మెల్యేను శాలవాలతో సత్కరించడం జరిగిందని టిడిపి పార్లమెంట్ నియోజకవర్గ ఆర్గనైజింగ్ కార్యదర్శి చాట్ల రమేష్, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లూరు పల్లి గణేష్ లు ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు.

ఘనంగా అడపా బాబ్జి జయంతి

విశాలాంధ్ర-గుడివాడ : మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అడపా బాబ్జి జయంతి కార్యక్రమాలను అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బేతవోలులోని శాంతి వృద్ధుల ఆశ్రమంలోని వృద్ధులకు భోజన వసతి ఏర్పాటు చేసి, పండ్లు పంపిణీ చేశారు. తొలుత కేక్‌ను కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాబ్జి సన్నిహితులు కొంకితల ఆంజనేయ ప్రసాద్, చుండూరి శేఖర్, మాచర్ల రామకృష్ణ, అభిమానులు ధనాల ఫణి, తోట సాయి, దేవి రెడ్డి శంకర్, రమీజా తదితరులు పాల్గొన్నారు.

సూపర్ ఆరు హామీలు అమలు చేస్తాం : రావి

విశాలాంధ్ర-గుడివాడ : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికలల్లో యిచ్చిన హామిల్లో భాగమూన సూపర్ సిక్స్ గ్యారంటీలను ఖచ్చితంగా అమలు చేస్తారని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక ప్రజావేదికలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉచిత ఇసుక విధానంతో పేద వర్గాల గృహ నిర్మాణాలు, నిర్మాణరంగం ఊపొందుకుంటుందన్నారు. అధికార మదంతో లక్షలాదిమంది కార్మిక వర్గాలకు ఇసుక కష్టాలు కల్పించిన జగన్ పేదలు, కార్మిక వర్గాల ఉసురు పోసుకున్నాడన్నారు. గత వైకాపా ప్రభుత్వ అడ్డగోలు దోపిడీల్లో ఇసుక దోపిడీ కూడా ప్రధానమైందని ఆరోపించారు. అధికారుల పర్యవేక్షణలో ప్రజలకు మేలు చేసేందుకు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, కార్మిక సంఘాల నాయకుడు దాసు శ్యామ్, నియోజకవర్గ బీసీ సంఘం అధ్యక్షుడు దారం నరసింహారావు, టిడిపి నాయకులు రామిదేని వేణుబాబు, పోలాసి ఉమ, మజ్జాడ నాగరాజు, కోడూరి ప్రభు, మెరుగు మోజెస్ తదితరులు పాల్గొన్నారు.

ఒప్పంద అధ్యాపకులు రెన్యువల్ చేసుకోవాలి

విశాలాంధ్ర-కూచిపూడి : 2024-25 విద్యా సంవత్సరానికి జోన్-2 గల ఒప్పంద అధ్యాపకులు రెన్యువల్ చేయించుకోవాలని కృష్ణాజిల్లా ఐడెంటిఫైడ్ కళాశాలైన వేమూరు సుందర్రామయ్య ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల ప్రధాన ఆచార్యులు డాక్టర్ ఎస్ మాధవి మంగళవారం కోరారు. గత విద్యా సంవత్సరంలో ఏప్రిల్ 30వ తారీఖు వరకు పనిచేసిన ఒప్పంద అధ్యాపకులు మాత్రమేరెన్యూవల్. చేసుకోవడానికిను అర్హులని ఆమె పేర్కొన్నారు. జోన్-2 లో గల 9 ఒప్పంద అధ్యాపకుల లో భాగంగా మొవ్వ కళాశాలలో ఐదుగురు, అవనిగడ్డ లో ఇద్దరు, బంటుమిల్లిలో ఇద్దరు గత విద్యా సంవత్సరం ఏప్రిల్ 30వ తారీకు వరకు విధులు నిర్వహించారని ఆమె పేర్కొన్నారు.వారందరూ ఈనెల 11వ తారీఖు సాయంత్రం ఐదు గంటల లోపు దరఖాస్తులు దాఖలు చేయాలని సూచించారు. ఈ విధంగా11 వ తారీకు సాయంత్రానికి రెన్యువల్ చేయడానికి వచ్చిన ఒప్పంద అధ్యాపకుల దరఖాస్తులను సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్స్ కృష్ణాజిల్లా ఐడెంటిఫైడ్.కళాశాలైన వేమూరు సుందరరామయ్య ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల ప్రిన్సిపాల్ కి సమర్పించాలని వివరించారు. ఈనెల 15వ తారీఖున జిల్లా సెలక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగే కౌన్సిలింగ్.లో రెన్యువల్ చేసుకున్న ఒప్పంద అధ్యాపకులు హాజరవ్వాలనిపేర్కొన్నారు 2024.. 25 సంవత్సరానికి రెన్యువలైనఒప్పంద అధ్యాపకులు ఈనెల16వ తారీఖున అగ్రిమెంట్ రాయాల్సి ఉంటుందని ఆమె ప్రకటించారు.

పోలీసుల అదుపులో వైసీపీ నేతలు

విశాలాంధ్ర-గన్నవరం : వైకాపా అధికారంలో ఉండగా గన్నవరం నియోజవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడికి పాల్పడిన కేసులో పోలీసులు చర్యలు ప్రారంభించారు. నియోజవర్గ వ్యాప్తంగా దాడి ఘటనలో ప్రమేయం ఉన్న వైకాపా నేతలు పలువురు ప్రజాప్రతినిధులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాపులపాడు మండలం తిప్పనగుంట గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు ప్రభు కాంత్, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ డ్రైవర్ దుర్గారావు, నేతలు వెంకన్న రెబ్బానీతోపాటు మరో 8 మందిని సీసీ ఫుటేజ్, వీడియోల ఆధారంగా అరెస్టు చేశారు. మిగతా వారి కోసం పోలీసులు గాలింపు చర్యలు చెపట్టారు.

లాన్యడ్ దస్తావేజులు పోయినవి

అగస్త్యరాజు సరోజిని, భర్త (లేటు) అగస్త్యరాజు వాసుదేవరావు. నేను హౌసింగ్ బోర్డులోని ఇల్లు అమ్మేసి ఆ ఇంటి నుండి పరాసుపేటలోని ఇంటికి వచ్చి, పరాసుపేట నుండి కోనేరు సెంటర్‌కు 20-06-2024న ఆటోలో వెళ్తుండగా దస్తావేజులు ఉన్న కవరు పోయింది. దస్తావేజు నెంబరు 2331/1984. ఈ దస్తావేజులు ఉన్న కవరు దొరికినవారు ఈ క్రింది నెంబరుకు ఫోన్ చేసి తెలిపిన ఎడల తగిన పారితోషికం ఇవ్వబడును.

ఎ.సరోజిని
ఫ్లాట్‌నెం.301, ఎండూరి హోమ్స్,
డోర్.నెం.530/1, పరాసుపేట, మచిలీపట్నం
ఫోన్ : 94401 73719

పైరు కళకళ

ఇటీవల వర్షాలు కురుస్తూ వాతావరణం ఖరీఫ్ పనులకు అనుకూలంగా ఉండటంతో వ్యవసాయ పనుల్లో రైతులు బిజీ అయ్యారు. ఈ నెలలో అధిక వర్షాలతో పాటు చెదురుముదురు వర్షపు జల్లులు పడుతుండటంతో వరి సాగు పనులు ముమ్మరమయ్యాయి. దీంతో కూలీలకు డిమాండ్ పెరగడంతో రైతులు ఒక గ్రామాల నుంచి కూడా కూలీలను తెచ్చుకొని వ్యవసాయ పనులు చేస్తున్నారు. మొవ్వ మండలంలో దరిదాపు 26 వేల ఎకరాలలో వరి సాగు చేయటానికి రైతులు సమయత్తమయ్యారు...

-విశాలాంధ్ర-కూచిపూడి

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

అల్ట్రాటెక్ బాయిలర్ ఘటనపై ..
నిజనిర్ధారణ కమిటీ వేయాలి

-పరిశ్రమల్లో ప్రమాదాలపై ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలి
-బాధితులకు న్యాయం జరిగే వరకూ సీపీఐ పోరాటం
- సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్

విశాలాంధ్ర-విజయవాడ : ఫ్యాక్టరీలలో జరిగే ప్రమాద ఘటనపై ప్రభుత్వ బాధ్యత కూడా ఉందని పరిశ్రమలను పర్యవేక్షించాల్సింది బాధ్యత పర్యావరణం పరిరక్షణ కార్మిక శాఖ భద్రత అన్ని విషయాలను ప్రభుత్వం పరిశీలించాల్సి ఉంటుందని సిపిఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ అన్నారు అల్ట్రాటెక్ సిమెంట్ నేడు వీటీపీఎస్ ప్రమాద ఘటనపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జగ్గయ్యపేట మండలం బోదవాడ గ్రామంలోని అల్ట్రాటెక్ సిమెంట్ బాధితుల కుటుంబాలను మంగళవారం ఆయన పరామర్శించారు, అనంతరం ఫ్యాక్టరీ వద్దకు ఘటనా స్థలాన్ని పరిశీలించేందుకు వెళుతున్న సిపిఐ బృందాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శంకర్ మాట్లాడుతూ ప్రమాద ఘటనలో చనిపోయిన బాధితు కుటుంబానికి కంపెనీ 50 లక్షలు నష్ట పరిహారం ఇచ్చి చేతులు దులుపుకుంటుందని విమర్శించారు, ప్రభుత్వం కూడా బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. నెలనెలా కమిషన్లతో జోగుతున్న అధికారులు అలసత్వం ప్రమాదానికి కారణాలని విమర్శించారు. బాయిలర్ లీక్ అవుతుందని 15 రోజుల క్రితమే కార్మికులు యాజమాన్యానికి చెప్పిన నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగా కార్మికులు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ బాయిలర్ లీక్ అయిన మెటీరియల్ కింద ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులు మృతి చెంది ఉంటారనే అనుమానాలు వ్యక్తం అవుతున్న నేపథ్యంలో అసలు ప్రమాద ఘటనపై నిజనిర్ధారణ కమిటీ వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఎంతమంది చనిపోయారు ఎంతమంది మొరుగున పడిపోయారు అనే విషయాన్ని తేల్చాల్సి ఉందన్నారు గోపి వెంకటేశ్వర నాయ క్ బాలాజీ అనే కార్మికులు పడుతున్న బాధ వర్ణాతీతం అని విచారం వ్యక్తం చేశారు. తీవ్రంగా గాయపడిన వారికి 50 లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు కుటుంబ ఖర్చులకోసం నెల నెల లక్ష రూపాయలు గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బోదవాడ గ్రామంలో అల్ట్రాటెక్ కంపెనీ యాజమాన్యం కాంట్రాక్టర్ సంస్థల పెద్ద మాఫియా నడుస్తుందని చెప్పారు. గతంలో కూడా ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు గ్రామస్తులకు గిఫ్టు పంపిణీ చేసి ప్రలోభ పెట్టారని గుర్తు చేశారు. కంపెనీ దుర్మార్గాలకు బలవుతున్న బోదవాడ తండా గ్రామస్తులకు జరుగుతున్న అన్యాయాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కార్మిక శాఖ మంత్రి ని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రాలు ఇస్తామని తెలిపారు. బాయిలర్ పేలిన ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు న్యాయం జరిగే వరకూ కమ్యూనిస్టు పార్టీ బాధితుల పక్షాన అండగా నిలిచి పోరాడుతుందని స్పష్టం చేశారు. ఆస్పత్రిలో ఉన్న క్షతగాత్రులను చూసుకోవటానికి విజయవాడ వెళ్లి రావటానికి సరైన రవాణా శాఖ లేక సమయం వృధా అవుతుందని కంపెనీ రవాణా ఖర్చులు ఇవ్వాలని కోరారు. ఆర్థిక సహాయం చేస్తానని చెప్పిన కంపెనీ కేవలం 25 లక్షలతో కూడిన హామీ పత్రాన్ని మాత్రమే ఇచ్చారని మా బిడ్డలకు తగిన న్యాయం చేయాలని సిపిఐ బృందం ముందు బాధితులు బోరున విలపించారు. సిపిఐ జగ్గయ్యపేట పట్టణ కార్యదర్శి ప్రముఖ న్యాయవాది జూనే బోయిన శ్రీనివాసరావు కంపెనీలో జరిగిన ప్రమాద ఘటనను పరిశీలించడానికి వచ్చిన కమ్యూనిస్టు పార్టీ బృందాన్ని పోలీసుల అడ్డుకోవటాన్ని ఖండించారు ఈ ప్రమాదంపై ఇప్పటివరకు కంపెనీ నివేదిక ఇవ్వలేదని ప్రభుత్వం కూడా ఎలాంటి ప్రకటన చేయలేదని పేర్కొన్నారు మరణించిన వారికి తీవ్రంగా గాయపడిన వారికి స్వల్పంగా గాయపడిన వారికి ఏ విధమైన సహాయం చేస్తారు ఇప్పటికీ తెలపకపోవడం శోచనీయం అన్నారు ఏదైనా అంశంపై కంపెనీలో ప్రశ్నించిన వారిని మీరు కాంట్రాక్ట్ కార్మికులు మీకు ఎలాంటి హక్కులు ఉండవని బెదిరింపులకు దిగటం దుర్మార్గం అన్నారు. కంపెనీ లోపల ఏర్పాటుచేసి ఆసుపత్రిలో కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబాలకు ట్రీట్మెంట్ అందించకపోవడం ఒకవేళ అరకొరగా ఇచ్చిన దానికి సంబంధించి బిల్లును కార్మికుల జీతాల్లో కట్ చేయటం దారుణం అన్నారు. కంపెనీ లో యూనియన్ లేకపోవటమే అరాచకాలకు కారణం అన్నారు. ప్రజా హక్కులు కార్మికుల హక్కుల విషయంలో హద్దులు దాటి వ్యవహరిస్తే అల్ట్రాటెక్ కంపెనీ ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి అంబాజీ శివాజీ సిపిఐ విజయవాడ నగర కార్యదర్శి వర్గ సభ్యులు తాడి పై డి య్య ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర బాబు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు లంక గోవిందరాజులు ఏఐటీయూసీ నాయకులు పోతిపాక వెంకటేశ్వరరావు, మధు మెటీకల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కు విద్యుత్ సరఫరా చేయాలి

విశాలాంధ్ర-నందిగామ: రాఘవపురం, కమ్మవారిపాలెం గ్రామాల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు విద్యుత్ సరఫరా పున రుద్ధరణపై విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను మంగళవారం టీడీపి నాయకులు కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సహకారంతో మంత్రిని కలిసి పరిస్థితిని తెలిపి, టీడిపి మండల పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామి ఆధ్వర్యంలో ఆ గ్రామాల టీడిపి నాయకులు గోపు పూర్ణ వెంకటరమణ, బుర్ర ప్రకాష్, చిన్నబాబు వినతిపత్రం ఇచ్చారు.

ఇసుక లోడింగ్ వేగవంతం

విశాలాంధ్ర-కంచికచర్ల: ఇసుక లోడింగ్ ప్రక్రియలో ఆలస్యం లేకుండా త్వరిత గతిన వినియోగదారులకు అందేలా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి సృజన అధికారులను ఆదేశించారు. కంచికచర్ల మండలం కీసర ఇసుక నిల్వ పాయింట్ వద్ద జరుగుతున్న విక్రయాలు, లోడింగ్ ప్రక్రియను మంగళవారం జిల్లా కలెక్టర్ సృజన పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొత్త ఇసుక విధానంలో ప్రస్తుతం నిల్వ ఉన్న ఇసుకను జిల్లా స్థాయి ఇసుక కమిటీ నిర్ధారించిన నామమాత్ర రుసుమును మాత్రమే వసూలు చేసుకునేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. జిల్లాలో ఎనిమిది ఇసుక నిల్వ డిపోలైన కంచెల, మాగల్లు, కొడవటికల్లు, అల్లూరిపాడు, అనుమంచిపల్లి, పోలంపల్లి, కీసర, మొగులూరు వద్ద నుండి ఇసుక విక్రయాలు జరుగు తున్నాయన్నారు. కీసర స్టాక్ పాయింట్ వద్ద 2 లక్షల 25 వేల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందన్నారు. అన్ని విక్రయ కేంద్రాల వద్ద వినియోగ దారులకు త్రాగునీరు, టెంట్ వంటి మౌలిక వసతులను కల్పించాలన్నారు. నిల్వ కేంద్రాలలో అందుబాటులో ఉన్న ఇసుక, ధరలను గనుల శాఖ వెబ్ సైట్లో ఉంచడం జరిగిందన్నారు. ఉదయం 6 గంటల నుండి సాయంత్ర 6 గంటల వరకు ఇసుక విక్రయాలు జరపా లన్నారు. రోజు వారి ఇసుక విక్రయాలు, నిల్వ వివరాలను రాత్రి 8 గంటల లోపు గనుల శాఖ పోర్టల్లో అప్లోడ్ చేయా లన్నారు. జిల్లా స్థాయి ఇసుక కమిటీ నిర్ధారించిన టన్ను ఇసుక ధరల వివరాలను స్టాక్ యార్డ్, డిపోలలో వద్ద ప్రదర్శించాలన్నారు. ఒక వ్యక్తి రోజుకి 20 టన్నుల ఇసుక మాత్రమే తీసుకువెళ్లేందుకు అనుమతి ఉందన్నారు. నిల్వ కేంద్రాలలో ఇసుక విక్రయ కార్యకలాపాలను సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేయాలన్నారు. నిర్మాణ అవసరాలకు మించి ఇసుక నిల్వ చేసిన రీసేల్ చేసిన, ఇతర రాష్ట్రాలకు తరలించిన జరిమానాతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. ప్రాథమిక దశలో క్షేత్ర స్థాయిలో కొన్ని ఇబ్బందులు ఉన్నప్పటికి వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తు త్వరిత గతిన లోడింగ్ ప్రక్రియ పూర్తయేలా చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ జి. సృజన అన్నారు. స్థానిక రెవిన్యూ అధికారులు, జిల్లా అధికారులు పలువురు కలెక్టర్ పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగులకు జీతాలివ్వాలి

విశాలాంధ్ర-నందిగామ: నియోజకవర్గ వ్యాప్తం గా ఉన్న 108,104,102 సెంటర్ లో పనిచేసే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు సుమారు 4 నెలలుగా జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిఐటీయు జిల్లా కార్యదర్శి కే గోపాల్ అన్నారు. అనునిత్యం ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద ప్రజల ప్రాణాలను కాపాడటానికి తమ వంతు కృషి చేస్తున్న ఈ కాంట్రాక్టు ఉద్యోగులు 4 నెలలుగా జీతాలు లేక పస్తులతో ఇబ్బందులు పడుతున్నట్టు వెల్లడించారు. ప్రభుత్వం స్పందించి తమకు రావలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిఐటీయు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా వేతనాలు విడుదల చేసేదాకా ఉద్యోగులకు అండగా ఉండి ఉద్యమం చేయాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగులు సమ్మె బాట పట్టకుండా తక్షణమే వేతనాలు విడుదల చేయాలని.

పేయూతో జట్టు కట్టిన వీ బిజినెస్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): అనువైన డిజిటల్ పేమెంట్ సొల్యూషన్స్ అందించడం ద్వారా భారత ఎంఎస్ఎంఈల డిజిటల్ ప్రస్థానాన్ని వేగవంతం చేసేందుకు టెలికం దిగ్గజం వీలో ఎంటర్ప్రైజ్ విభాగమైన వీ బిజినెస్, దేశీయంగా దిగ్గజ డిజిటల్ ఆర్థిక సేవల సంస్థల్లో ఒకటైన పేయూ వ్యూహాత్మక భాగస్వామ్యం కుదుర్చుకున్నాయి. ఎంఎస్ఎంఈల పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా సమగ్రమైన సర్వీసులు అందించేందుకు ఇది ఉపయోగపడుతుంది. వినూత్నమైన పేమెంట్ సొల్యూషన్స్, అనువైన ఆఫర్స్ ఇంజిన్, బై-నౌ-పే-లేటర్ ఆప్షన్లు, వాట్సాప్ నిరాటంకంగా అనుసంధానం మొదలైనవన్నీ కూడా భారత ఎంఎస్ఎంఈల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడ్డాయి. ఎంఎస్ఎంఈల కోసం ఉద్దేశించిన ప్రత్యేక ప్రోగ్రాం రెడీఫర్నెక్ట్ ద్వారా ఎంఎస్ఎంఈల కోసం ప్రత్యేకంగా రూపొందించిన విస్తృత డిజిటల్ సాధనాలను విశిష్ట ధరలకి వీ బిజినెస్ అందిస్తోంది. ఎంఎస్ఎంఈలు తమ డిజిటల్ వర్క్ ప్లేసు, వ్యాపారాన్ని, కస్టమర్లతో లావాదేవీలను సమర్థమంతంగా నిర్వహించుకునేందుకు వీలు కల్పించే లొకేషన్ ట్రాకింగ్, గూగుల్ వర్క్ స్పేస్, పర్సనల్ క్లౌడ్ స్టోరేజ్, మొబైల్ సెక్యూరిటీ సొల్యూషన్స్ మొదలైనవి వీటిలో ఉన్నాయి.

దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారిగా శ్రీధర్

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారిగా ఎ. శ్రీధర్ మంగళవారం (రైల్ నిలయం) సికింద్రాబాద్‌లో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీస్ (ఐ.ఆర్.టి.ఎస్) 2011 బ్యాచ్‌కి చెందినవారు.ఇంతకు ముందు దక్షిణ మధ్య రైల్వేలో డిప్యూటీ జనరల్ మేనేజర్(జనరల్)గా పనిచేసారు.శ్రీధర్ ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఎం.ఏ పట్టా పొందారు.మొదట దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్, భద్రాచలం రోడ్ లో ఏరియా ఆఫీసర్‌గా భారతీయ రైల్వేలో తన ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించారు.అనంతరం రామగుండం ఏరియా ఆఫీసర్‌గా, హైదరాబాద్,సికింద్రాబాద్ డివిజన్ లలో డివిజనల్ కమర్షియల్ మేనేజర్‌గా, సికింద్రాబాద్ డివిజన్‌లో డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్‌గా, హైదరాబాద్ డివిజన్‌లో సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్‌గా, నాందేడ్ డివిజన్ లో సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ గా,డిప్యూటీ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్, ప్లానింగ్& ఎఫ్.ఓ.ఐ.ఎస్‌గా దక్షిణ మధ్య రైల్వే లో వివిధ బాధ్యతలు నిర్వహించారు.ఆయన అధికారుల విభాగంలో అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు గాను 2022లో ప్రతిష్టాత్మక జనరల్ మేనేజర్ అవార్డు అందుకున్నారు.నిబద్ధతతో పనిచేసే వ్యక్తిత్వం గల అధికారి, సానుకూల దృక్పథాన్ని కలిగి వినూత్న పని పద్ధతుల వైపు మొగ్గు చూపే అధికారిగా మంచి పేరు ఉంది.ప్రస్తుతం ముఖ్య ప్రజా సంబంధాల అధికారిగా పనిచేస్తున్న సి.హెచ్.రాకేష్ దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ (ట్రాఫిక్&ఆర్‌పిఎఫ్)గా బదిలీపై వెళ్లారు.

కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడే దిశగా తక్షణ చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కేవీ.సత్యవతి అధికారులను ఆదేశించారు. స్థానిక బెంజ్‌సర్కిల్ దగ్గర నుండి కొత్త ప్రభుత్వ హాస్పిటల్ వరకు జరుగుతున్న గ్రీనరీ పనులను ఆమె మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బెంజ్‌సర్కిల్ నుండి రామవరపాడు వెళ్ళు నేషనల్ హైవే ఇరువైపులా జరుగుతున్న గ్రీనరీ పనులు, మిగిలిన ఫెన్సింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. కాలుష్యాన్ని తగ్గించే విధంగా గ్రీనరీ నిర్వహణకు చర్యలు తీసుకోవాలని ఓఅండ్ఎం సూపర్‌వైజర్ తగిన చర్యలు తీసుకునేలా చూడాలని అధికారులకు ఆదేశించారు. కలుపు మొక్కలను ఎప్పటికప్పుడు తీసేస్తూ పచ్చదనాన్ని అందంగా పర్యావరణాన్ని పెంపొందించే విధంగా ఉండాలని పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇలాంటి చర్యలు తీసుకోవడం వల్ల కాలుష్యంలోని పీఎం లెవెల్స్ 10కి మించకుండా ఉంటాయని ఆరోగ్యమైన వాతావరణాన్ని కల్పించడమే కాకుండా కాలుష్య రహితమైన పర్యావరణాన్ని కల్పించాలన్నారు. అనంతరం 3వ డివిజన్లో రోడ్ మార్జిన్లలో పేరుకుపోయిన వ్యర్థాలను గమనించి ఆ డివిజన్ శానిటరీ ఇనస్పెక్టర్, శానిటరీ సెక్రటరీలకు తక్షణమే ఆ వ్యర్థాలను తొలగించాలని, డ్రెయిన్‌ల చుట్టూ పెరిగిపోయిన కలుపు మొక్కలను వెంటనే తొలగించాలని, డ్రెయినేజ్‌లో నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకాలున్న వెంటనే తొలగించాలని ఆదేశించారు. అనంతరం 5వ డివిజన్ సందర్శించి అక్కడ ఓ హోటల్ కిచెన్ వ్యర్థాలను సైడ్ డ్రెయిన్‌లో కలపటాన్ని గుర్తించి తక్షణమే హోటల్‌కు ఫైన్ వేటమే కాకుండా అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ 3, సానిటరీ ఇనస్పెక్టర్లు హోటల్ మేనేజ్‌మెంట్‌తో మాట్లాడి హోటల్లోని కిచెన్ వ్యర్థాలకు ఒక ఇంటర్నల్ ఛాంబర్ చేసుకొని సైడ్ డ్రెయిన్‌లో కలపకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇంజనీరింగ్, ప్రజాఆరోగ్య సిబ్బందిని నేషనల్ హైవే కింద నుండి వెళ్లే కలవర్టలలోని పూడికలను తీసి తరచుగా శుభ్రపర్చి వర్షపు నీరు నేషనల్ హైవేపైన నిలవకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని దానికి తగ్గట్టు సర్వీస్ రోడ్‌లోని డ్రెయిన్‌లలో ఎప్పటికప్పుడు పూడికలు తీస్తూ వర్షపు నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం లేకుండా రోడ్డుపై నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

అనుమతి లేకుండా మట్టి తరలింపు !

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో అధికారుల అనుమతి లేకుండా మట్టి తరలింపు ప్రారంభమైంది. కొద్దిరోజుల క్రితం మండలకేంద్రమైన విస్సన్నపేటతో సహా పలు గ్రామాల్లో మట్టి దందా ఆరంభం కావటంతో స్థానిక అధికారులు అడ్డుకునే ప్రయత్నాలు చేశారు. ఎమ్మెల్యే కొలికపోగు శ్రీనివాసరావు ఈ విషయమై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేయటంతో వారు పూనుకున్నట్లు సమాచారం. ఈ క్రమంలో కొద్దిరోజులుగా మందగించిన మట్టి విక్రయాలు తాజాగా కొండపర్వలో ఇష్టానుసారం సాగుతుండటం వెలుగుచూసింది. గత ప్రభుత్వ హయాంలో అధికారపార్టీ కార్యకర్తలుగా చలామణీ అయిన మట్టి విక్రేతలు గ్రామంలోని పలు కొండలు, గుట్టలు, చెరువుల్లోని మట్టిని ఇష్టానుసారం తరలించారు. వీరంతా తాజాగా తిరిగి ప్రస్తుత అధికారపార్టీ తీర్థం తీసుకుని, తమ కార్యకలాపాలు ప్రారంభించినట్లు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో రేయింబవళ్లు మట్టి దందా సాగుతున్నా, అధికారులు, స్థానిక అధికారపార్టీ నేతలు కిమ్మనకపోవటమే ఇందుకు నిదర్శనమనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామంలో సాగుతున్న అనుమతి లేని మట్టి విక్రయాలను అడ్డుకుని, గత ప్రభుత్వ హయాంలో మాయమైన కొండలు, గుట్టలపై విచారణ సాగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ప్రమాదకర పరిస్థితిపై అధికారులకు ఫిర్యాదు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట ఇందిరానగర్‌లో ఒక నివాసస్థలం వద్ద ఏర్పడిన ప్రమాదకర పరిస్థితిపై చర్యలు తీసుకోవాలని సాక్షాత్తు ఆ ప్రాంత వార్డు సభ్యుడు పోలీసులు, పంచాయతీ అధికారులను ఆశ్రయించారు. ఇందిరానగర్ మండలపరిషత్తు ప్రాంగణం వెనుక వైపున నాలుగురోడ్లు కలిసే ప్రాంతంలో ఒక నివాస యజమాని తన స్థలంలో సుమారు పది అడుగులకు పైగా స్థలాన్ని లోతు చేశారు. ఇలా పెద్ద గొయ్యిగా మారిన స్థలాన్ని ఇతరత్రా నిర్మాణాలు, తగిన జాగ్రత్తలు లేకుండా అలా వదలివేయటంతో ప్రమాదకర పరిస్థితి నెలకొంది. స్థలానికి ఇరువైపులా ఉన్న రహదారి ఉనికి ప్రశ్నార్థకంగా మారటంతోపాటు, ఈ మార్గంలో పయనించేవారికి ప్రమాదకర పరిస్థితి నెలకొంది. ఈ విషయమై స్థానిక వార్డు సభ్యుడు పిల్లి రాజేష్ సమస్యను ఎంపీపీ మెర్సీ వనజాక్షి దృష్టికి తీసుకెళ్లటంతోపాటు, విస్సన్నపేట పోలీసులకు, పంచాయతీ కార్యదర్శి హరికృష్ణకుమార్‌కు ఫిర్యాదు చేశారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

విశాలాంధ్ర-విజయవాడ: మొఘలరాజపురం సెక్షన్, మహాత్మా గాంధీ ఇండోర్ విద్యుత్ ఉపకేంద్రం, 11కేవీ జమ్మి చెట్టు ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మత్తులు, నిర్వహణ బుధవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు వివిధ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఏపీసీపీడీసీఎల్ విజయవాడ టౌన్ కార్యనిర్వాహక ఇంజనీరు బీవీ సుధాకర్ అమంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సరఫరా నిలిపే ప్రాంతాలు: బాడవ పేట మొత్తం ఏరియా, జాన్ స్ట్రీట్, జక్రయ్య వీధి, ఎల్లాటి ఆంజనేయులు వీధి, కార్వే ఆఫీస్ ఏరియా, స్టేడియం వాటర్ ట్యాంక్ రోడ్డు, వీఎంసీ వాటర్ వర్క్స్, బందరు రోడ్, వరమహాలక్ష్మి రోడ్, తెంటు గౌరయ్య వీధి, తుర్లపాటి కుటుంబరావు వీధి, రుక్మిణి రైస్ మిల్ రోడ్, ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం తదితర ప్రాంతాలు ఉన్నాయి. ఆయా ప్రాంత విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని కోరారు.

రోడ్డు ప్రమాద నివారణకు హెల్మెట్ రక్ష

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): రోడ్డు ప్రమాద నివారణకు హెల్మెట్ రక్ష అని భవానీపురం సెక్టార్ ట్రాఫిక్ సీఐ వెంకటేశ్వరరావు(బీవీరావు) అన్నారు. మంగళవారం విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని పోసాని నరసింహారావు చౌదరి జిల్లా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనల పై ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క ద్విచక్రవాహన దారుడు హెల్మెట్‌ను ధరించే ప్రయాణం చేయాలని, రోడ్డు ప్రమాదలను అరికట్టాలంటే హెల్మెట్ తప్పనిసరి ధరించాలన్నారు. గతంలో హెల్మెట్లు ధరించక రోడ్డు ప్రమాదంలో వాహన దారులు ప్రాణాలు కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని గుర్తు చేశారు. అలాంటి ఘటనలు ఎక్కడ జనగొద్దనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. వాహనా దారులు హెల్మెట్లు ధరించండి.. ప్రాణాలను కాపాడుకోండి అని సూచించారు. ట్రాఫిక్ నిబంధనాలు పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని చెప్పారు. విద్యార్థులకు కూడా ట్రాఫిక్ నిబంధనల పై తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎల్.నాగలక్ష్మీ, కమలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్‌సీ బెంచ్ మార్కులకు చేరిన నగరపాలక సంస్థ

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరపాలక సంస్థలో 5వ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సమావేశం వీఎంసీ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో మంగళవారం జరిగింది. 5వ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సభ్యులతో పాటు నగరపాలక సంస్థ వివిధ శాఖాధిపతుల సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో వీఎంసీ ఆర్థిక స్థితిని మెరుగుపర్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. టాక్స్ రెవెన్యూ, నాన్ టాక్స్ రెవెన్యూ, ఆ సైన్డ్ టాక్స్, స్టేట్, సెంట్రల్ గవర్నమెంట్ గ్రాంట్స్, ఎయిర్ క్వాలిటీ, వాటర్ క్వాలిటీ, సానిటేషన్, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ, బేసిక్ నీడ్స్ తదితర అంశాలపై చర్చించారు. ప్రతి విషయంలో నగరపాలక సంస్థ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ బెంచ్ మార్కులను అందుకున్నందుకు ప్రశంసించడమే కాకుండా నగరపాలక సంస్థ చేస్తున్న బెస్ట్ ప్రాక్టీస్ అయినా ఆర్ఆర్ఆర్(రెడ్యూస్ రియూస్ రీసైకిల్) విజ్ఞాన కేంద్రం- సాధారణ డంపింగ్ యార్డును అసాధారణమైన ఎక్స్‌పీరియన్స్ థియేటర్‌గా మార్చి వ్యర్థ పదార్థాల నిర్వహణపై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించేలా చేపట్టిన రెడ్యూస్ రీ యూస్ రీసైకిల్ విజ్ఞాన కేంద్రాన్ని ప్రసంశించారు. వీఎంసీ ఆర్థిక స్థితిని మెరుగుపర్చేలా చేపట్టాల్సిన చర్యలపై సూచనలు చేశారు. ఈ సమావేశంలో 5వ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్ పర్సన్ ప్రొఫెసర్ ఎస్.రత్నకుమారి, మెంబర్ సెక్రెటరీ ప్రొఫెసర్ కేవీ.రమణారెడ్డి, స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ ఎం.ప్రసాదరావు, ప్రొఫెసర్ ఎంవీఎస్.పద్మారావు, కే.కృపారావు, వీఎంసీ అదనపు కమిషనర్‌లు కేవీ.సత్యవతి, డాక్టర్ ఏ.మహేష్, సీఈ ఎం.ప్రభాకర్‌రావు, చీఫ్ సిటీ ప్లానర్ ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ సృజన, జోనల్ కమిషనర్లు రమ్య, కీర్తన, ప్రభుదాస్, శివరామకృష్ణ, ఎస్ఈలు నరసింహమూర్తి, రామ్మోహన్రావు, అకౌంట్ ఎగ్జామినర్ చక్రవర్తి, అకౌంట్స్ ఆఫీసర్ నరసింహమూర్తి పాల్గొన్నారు.

పాఠశాలకు వాటర్ ఫిల్టర్ వితరణ

విశాలాంధ్ర-కంచికచర్ల: పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో దాతలు కాలవ నాగేశ్వరరావు,ఆయన సతీమణి దివంగత కాలవ రమాదేవి పేరున కెంట్ వాటర్ ప్యూరిఫైయర్ను అందించడం జరిగిందని కంచికచర్ల మండల విద్యాశాఖ అధికారి బి. బాలాజీ తెలిపారు.దివంగత కాలవ రమాదేవి జయంతి వేడుకల సందర్భం గా కంచికచర్ల ఎంపీపీఎస్ మెయిన్ పాఠశాలలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో రూ.40 వేల కెంట్ వాటర్ ప్యూరిఫైయర్ ను కాలువ నాగేశ్వరరావు ఎంఈఓ కు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ బాలాజీ మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థులకు మంచినీరు అందించేందుకు దాతలు నాగేశ్వరరావు ముందుకు రావడం అభినందించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పుల్లగూర ప్రభాకర్ రావు, రామిశెట్టి సుబ్బారావు, కాలవ వాసుదేవరావు, కాలవ జనార్దన్ రావు, కాలవ పెద్ద బాబు, పెద్దలు పాల్గొన్నారు.

గొల్లమూడిలో పడకేసిన పారిశుధ్యం

విశాలాంధ్ర-నందిగామ: గోళ్ళమూడి, లింగాలపాడు గ్రామాల్లో పారిశుధ్యం పడకేసింది. గత ప్రభుత్వం హయాంలో గ్రామాల్లో పూర్తిస్థాయిలో పారిశుధ్యం అభివృద్ధిపై చర్యలు చేపట్టలేదు. కొద్దిపాటి వర్షానికి గ్రామాల్లో రోడ్లు చిత్తడిగా మారటం తో పాటు రోడ్డు పక్కన ఎరువు దిబ్బలు చెత్తాచెదారంతో దర్శనమిస్తున్నాయి. అధికారులు స్పందించి గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

గ్రామ పంచాయితీ కార్యాలయము- చందర్లపాడు
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 01-2024 తేదీ : 09-07-2024

ఎన్.టి.ఆర్.జిల్లా, చందర్లపాడు మండలం, **చందర్లపాడు** గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద **ది.12-07-2024వ తేదీన శుక్రవారం ఉదయం గం॥ 11.00ల** నుండి చందర్లపాడు గ్రామంలో గల **పండ్లు కూరగాయల మార్కెట్** నందు గల **6 షాపులు** లీజు బహిరంగ వేలము విస్తరణ అధికారి పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి అధికారి చందర్లపాడు వారి సమక్షంలో పంచాయతీ కార్యదర్శి గారిచే నిర్వహించబడును. పాటలో పాల్గొనువారు **12-07-2024వ తేదీన శుక్రవారం ఉదయం గం॥ 11.00ల** లోపు వేలం పాట షరతులకు లోబడి **10,000.00 (అక్షరాల పదివేల రూపాయలు)** డిపాజిట్టు చెల్లించి పాటలో పాల్గొనవచ్చును. డిపాజిట్టు చెల్లించనివారు పాట పడుటకు అర్హత లేదు. ఏదైనా అనివార్య కారణాల వలన ఈ వేలం పాటను వాయిదా వేసే హక్కు వేలం నిర్వహణ అధికారి వారికి కలదు. ఇతర విషయములు ఆఫీసు పనివేళలయందు తెలుసుకొనవచ్చును.

వ. సంఖ్య	భవన వివరము	భవన విస్తీర్ణము	లీజు కాలపరిమితి	సర్కారు వారి కనిష్ట ధర
1.	పండ్లు కూరగాయల మార్కెట్ నందు 6 షాపులు	ఒక్కో గది 100 sft	1-07-2024 నుండి 31-03-2027 వరకు	1,98,000/- (నెలకు రూ.1000*6 షాపులు =6000/- చొప్పున 33 నెలలకు 1,98,000/-)

సం/- ఈ హనుమాన్ గౌడ్, (I/C) ఇ.ఓ.పి.ఆర్& ఆర్.డి., చందర్లపాడు మండలం
సం/- ఎం.సాయిరామ్, కార్యదర్శి చందర్లపాడు గ్రామ పంచాయతీ

CHANGE OF NAME

I, **ASHOK KUMAR JAIN,** S/o. BHABUTMAL JAIN, D.No.11-14-3, Flat No.201, 2nd Floor, RSD Mahaveer Apartments, Velagaletivari Street, Janda chettu Line, Kothapeta, Vijayawada, NTR District-52001. I herby declare that my actual name is **ASHOK KUMAR JAIN,** but in my Son's Passport my name was mentioned as **ASHOK KUMAR.** I further request the autthorities that **ASHOK KUMAR JAIN and ASHOK KUMAR** above both names are one and same belongs to ME.

సాంఘీక సంక్షేమ గురుకుల ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాల, కంచికచర్ల

C/o. ఎస్ఆర్ఆర్&సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణం, మాచవరం, విజయవాడ

షార్టు టెండరు నోటీసు

ఈ కళాశాల వసతిగృహ విద్యార్థులకు 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఒక సంవత్సరం పాటు ప్రతి రోజూ క్యాటరింగు ద్వారా భోజన పదార్థాల (ఉదయం పూట అల్పాహారం, మధ్యాహ్నం భోజనం & రాత్రి భోజనం) సరఫరా నిమిత్తం అనుభవం కలిగిన స్థానికులైన క్యాటరర్ల నుంచి మాత్రమే సీలు వేసిన టెండర్లను ఆహ్వానించడమైనది.

1. సీలు వేసిన టెండర్లను స్వీకరించడానికి చివరి తేది:**11-07-2024** (మధ్యాహ్నం 3-00 గం॥ల వరకు)
2. టెండర్లు తెరవబడే **తేదీ:12-07-2024** (సాయంత్రం 4-00 గం॥లకు)
3. **ప్రదేశం :** జాయింటు కలెక్టరు గారి క్యాంపు కార్యాలయం, యన్టీఆర్ జిల్లా, విజయవాడ.

గమనిక : దరఖాస్తు ఫారాలను పనిదినాలలో ఉ॥ 10-00 గం॥ల నుంచి మ॥ 3-00 గం॥ల వరకు, రూ.**350**/-లు చెల్లించి కళాశాలలో తీసుకోవచ్చు. మరిన్ని వివరాల కోసం **97052 93208** నెంబరులో సంప్రదించవచ్చు.

ఇట్లు
Principal, SWR GDC For Girls, కంచికచర్ల

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

O.A. No. 487/2021

(Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the debt Recovery Tribunal (Procedure) Rules, 1993)

Between :
UCO BANK,Venkateswarapuram Branch,Labbipet, Vijayawada, Krishna Dist, A.P. - 520 010, Rep. by its Senior Manager. ....Applicant
AND
M/s. Jai Durga Traders, Rep. by its Mg.Partner and Others. ....Defendants

To:
D-1: M/s. Jai Durga Traders, Rep. by its Mg. Partner-Lankalapalli Srinivasa Rao,R/o.Dr.No.1-3/24-3/6, Sankavari Street, Aravinda Street, Kamakoti Nagar, Vidyadharapuram, Vijayawada, Andhra Pradesh- 520 012.
D-2: Lankalapalli Srinivasa Rao, S/o.Satya Narayana. (Mg. Partner & Guarantor).
D-3: Lankalapalli Bhanu Chander, S/o. Srinivasa Rao. (Partner & Guarantor).
D-4: Lankalapalli Prasanthi, W/o. Srinivasa Rao. (Guarantor). All are R/o. Dr.No.1-3/24-3/6, Sankavari Street,Aravinda Street,Kamakoti Nagar, Vidyadhara Puram, Vijayawada, Andhra Pradesh-520012.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act. 1993 against you for the recovery of some mentioned therein together with current and future interest and other reliefs. You are here by summoned to appear and file return statement before this tribunal at **10.30am** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **24-07-2024** to answer the claim. If you intend to file any documents, you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM